కోర్ బ్రాంచ్‌లపైనే మౌలిక సదుపాయాల భవిష్యత్

● నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ చైర్మన్ సహస్రబుదే



వర్క్‌షాప్‌లో పాల్గొన్న ఎన్‌బీఏ చైర్మన్ సహస్రబుదే, జేఎన్‌టీయూ వీసీ టీకేకే రెడ్డి తదితరులు

హైదరాబాద్ సిటీ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): దేశంలోని మౌలిక సదుపాయాల భవిష్యత్తు కోర్ బ్రాంచిలైన సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాల పైనే ఆధారపడి ఉందని నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్(ఎన్‌బీఏ) చైర్మన్ అనిల్ సహస్రబుదే అన్నారు. బుధవారం జేఎన్‌టీయూ వాటర్ రిసోర్సెస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్‌బీఏ వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వంతెనలు, రహదారులు, డ్యామ్స్ నిర్మించే సివిల్ ఇంజనీర్లు లేకపోతే వ్యవసాయం, నీటి వనరులకు ఇబ్బందులు తప్పవన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సును తొలగిస్తే టాటామోటార్స్, మారుతీ వంటి ఆటోమొబైల్ కంపెనీలకు ఇంజనీర్లను ఎక్కడి నుంచి తీసుకురావాలని ప్రశ్నించారు. సివిల్, మెకానికల్ కోర్సులపై తల్లిదండ్రులు, విద్యార్థులకు అవగాహన కల్పించాలని ప్రిన్సిపాల్స్‌కు, జేఎన్‌టీయూ అధికారులకు సూచించారు. కోర్ బ్రాంచ్‌ల్లో అధ్యాపకులుగా పనిచేస్తున్న వారు ఏఐ, డేటాసైన్స్ వంటి మైనర్ డిగ్రీలు పూర్తిచేస్తే. కంప్యూటర్ సైన్స్ బోధించేందుకు ఏఐసీటీఈ అనుమతిస్తుందన్నారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులకు గుర్తింపు

విశ్వవిద్యాలయాల్లోని విద్యార్థులకు పూర్తిసమయం అందుబాట్లో ఉంటున్న కాంట్రాక్టు/అడ్‌హాక్ టీచింగ్ అసిస్టెంట్స్‌ను ఎన్‌బీఏ సెల్ఫ్ అసెస్‌మెంట్ రిపోర్టులో ఫ్యాకల్టీగానే పరిగణిస్తామని ఆయన స్పష్టం చేశారు. నేషనల్ పాలసీ ఫర్ ఎడ్యుకేషన్ ప్రకారం విద్యాసంస్థల నాణ్యతను మూల్యాంకనం చేయాల్సి ఉందన్నారు.

కన్సల్టెన్సీలను అప్రోచ్ కావొద్దు

ఎన్‌బీఏ అక్రిడిటేషన్ పోర్టల్‌లో డేటా ఫిల్లింగ్ కోసమని కాలేజీలు కన్సల్టెన్సీలను అప్రోచ్ కావాల్సిన అవసరం లేదని సహస్రబుదే స్పష్టం చేశారు. ఎన్‌బీఏ ఫార్మాట్లో అడిగిన డేటాను సమర్పిస్తే చాలన్నారు. భారత ప్రభుత్వం తీసుకువస్తున్న నేషనల్ డిజిటల్ ఆర్కిటెక్చర్ తరహా వ్యవస్థ ప్రపంచంలో మరెక్కడా లేదన్నారు. కార్యక్రమంలో ఎన్‌బీఏ సభ్య కార్యదర్శి అనిల్‌కుమార్ నాసా, ఒడిశా ఓపెన్ యూనివర్సిటీ వీసీ ఎస్ఎస్ పట్నాయక్, ఎంఎస్ రామయ్య యూనివర్సిటీ డీన్ రంగనాథ్, జేఎన్‌టీయూ వీసీ కిషన్‌కుమార్ రెడ్డి, రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, డైరెక్టర్లు కామాక్షి ప్రసాద్, గిరిధర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కమర్షియల్ విద్యుత్ బిల్లుల వసూళ్లకు స్పెషల్ డ్రైవ్

హైదరాబాద్ సిటీ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న కమర్షియల్ విద్యుత్ బిల్లుల వసూళ్లకు దక్షిణ డిస్కం అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. రంగారెడ్డి జోన్‌లో పాతబకాయిల వసూళ్లు, అండర్ డిస్ కనెక్షన్లు, కమర్షియల్ బిల్లుల వసూళ్లకు రంగారెడ్డి జోన్ డీఈటీ కోటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో నోడల్ టీమ్‌ను నియమించారు. నోడల్ టీంలో అసిస్టెంట్ అకౌంట్‌ఆఫీసర్, స్థానిక ఏడీఈ సభ్యులుగా ఉంటారు. బుధవారం బకాయిల వసూళ్లకు కాటేదాన్ తదితర ప్రాంతాల్లో స్థానిక ఆపరేషన్ వింగ్ ఇంజనీర్లతో కలిసి కమర్షియల్, కేటగిరి 3 సర్వీసులు పరిశీలించడంతో పాటు పాత బకాయిలు చెల్లించాలని వినియోగదారులకు సూచించారు. పలువురి నుంచి బకాయిలు వసూలు చేశారు. విద్యుత్ చౌర్యం, మీటర్ ట్యాంపరింగ్‌కు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

సినిమా నిర్మాణంలో కాస్ట్యూమ్స్ డిజైనింగ్ కీలక పాత్ర



వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తున్న అతిథులు

రవీంద్రభారతి, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): సినిమా నిర్మాణంలో కాస్ట్యూమ్స్ డిజైనింగ్ కీలక పాత్ర పోషిస్తుందని సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ అన్నారు. బుధవారం రవీంద్రభారతిలోని పైడి జయరాజ్ ప్రివ్యూ థియేటర్‌లో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో నితన్ ఆధ్వర్యంలో 'కాస్ట్యూమ్స్ డిజైన్ ఇన్ సినిమా వర్క్‌షాప్'ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మూడు రోజులపాటు జరిగే ఈ వర్క్‌షాపును ఔత్సాహిక సినీ ప్రేమికులు వినియోగించుకోవాలన్నారు. సినిమా రంగంలో అనేక విభాగాల్లో కాస్ట్యూమ్స్ డిజైనింగ్ ఒకటని అయితే సినిమా నిర్మాణంలో ఇది అత్యంత ముఖ్య పాత్ర పోషిస్తుందని అన్నారు. చిన్న సినిమా, పెద్ద సినిమా అనకుండా అన్ని సినిమాల్లో కథకు తగినట్లు కాస్ట్యూమ్స్ ఉంటేనే సినిమా విజయం సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో శ్రీపాద్ మాచర్ల, అక్షరకుమార్ తదితరులు పాల్గొని నిర్వాహకుడు నితిన్‌రెడ్డిని సత్కరించి అభినందించారు.

హెచ్‌సిటీ పనులకు భూసేకరణ పూర్తి చేయండి



అధికారులతో కలిసి భూసేకరణ పనులను పరిశీలిస్తున్న అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయుడు

హైదరాబాద్ సిటీ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్‌లో ట్రాఫిక్ ఇబ్బందులను తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హెచ్-సిటీ పనులు ప్రారంభించేందుకు కావాల్సిన భూ సేకరణను త్వరితగతిన పూర్తిచేయాలని జీహెచ్‌ఎంసీ అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయుడు అధికారులను అదేశించారు. సికింద్రాబాద్ జోన్‌లో పలు ప్రాంతాల్లో బుధవారం ఆయన పర్యటించారు. పాటిగడ్డ ఆర్‌ఓబీ, రసూల్ పుర ఫ్లైఓవర్, ఏఓసీ చుట్టూ ప్రత్యామ్నాయ రోడ్డు నిర్మాణం, ఆర్‌కేపురం, చిలకలగూడ ఆర్‌యూబీ పనులకు స్థలాలను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ఈఈ రోహిణి, టౌన్ ప్లానింగ్ అధికారులు, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాములు నాయక్ పాల్గొన్నారు.

నేడు, రేపు ఎంసీహెచ్‌ఆర్డీలో ప్రిజన్ కాన్ఫరెన్స్



జాతీయ ప్రిజన్ సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర జైళ్ల శాఖ మాజీ ఐజీ ఎ.నరసింహ తదితరులు

పంజాగుట్ట, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): ప్రిజన్ సంస్థ ఆధ్వర్యంలో జైళ్లను పరివర్తన కేంద్రాలుగా ఏ విధంగా తీర్చిదిద్దాలి అనే అంశంపై దేశంలోనే మొట్ట మొదటిసారిగా రెండు రోజుల పాటు నేషనల్ ప్రిజన్ కాన్ఫరెన్స్-2025 జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవనరుల అభివృద్ధి సంస్థలో ఈ నెల 20, 21 తేదీల్లో నిర్వహిస్తున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన జైళ్ల శాఖ అధికారులు, సీనియర్ ఐపీఎస్ అధికారులు, విద్యావంతులు, మేధావులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విశ్వవిద్యాలయాల ఉపకులపతులు తదితరులు పాల్గొంటారని రాష్ట్ర జైళ్ల శాఖ మాజీ ఐజీ, ప్రిజన్ వరల్డ్ సంస్థ ఉపాధ్యక్షుడు ఎ.నరసింహ తెలిపారు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సదస్సుకు సంబంధించిన బ్రోచర్‌ను సంస్థ సభ్యులు ఎ.అశోక్‌కుమార్, బినీత్ సింగ్, ఎల్.ఎం.చౌదరి,వినోద లక్ష్మీతో కలిసి ఆవిష్కరించారు. సదస్సును గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రారంభిస్తారని, రెండో రోజు ముగింపు సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. డీజీపీ జితేందర్, సంస్థ అధ్యక్షుడు, రాష్ట్ర జైళ్ల శాఖ మాజీ డీజీ వీకే సింగ్ తదితరులు హాజరవుతారని ఆయన చెప్పారు.

బడ్జెట్‌పై భిన్నాభిప్రాయాలు

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన 2025-26 ఆర్థిక బడ్జెట్‌పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అంకెల గారడీ తప్ప ఒరిగేదేమీ లేదని కొందరు అనగా, ఎన్నికల వాగ్దానాలను నిలబెట్టుకొనేందుకు బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యం ఇచ్చారని మరికొందరు పేర్కొన్నారు. -(కూకట్‌పల్లి జోన్ బృందం, ఆంధ్రజ్యోతి)

ప్రజలను మభ్యపెడుతున్నారు



రాష్ట్ర బడ్జెట్ రూ. 3 లక్షలని గొప్పలు చెప్పుకుంటూ అంకెల గారడీతో ప్రజలను మభ్యపెడుతున్నారు. గతేడాది కూడా బడ్జెట్ కేటాయించి నిధులు మాత్రం విడుదల చేయలేదు. ఆరు గ్యారంటీల పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ మహిళలకు కేటాయించిన పథకాల ఊసెత్తలేదు. మహానగర అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాల్సి ఉంది.

- కొడిచెర్ల మహేందర్, కార్పొరేటర్ మూసాపేట

అభివృద్ధి లక్ష్యాలు ఛేదించడం కష్టమే



ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చేందుకు రూ.56 వేల కోట్లు కేటాయించి సంక్షేమ కేంద్రితమైన బడ్జెట్‌ను తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అభివృద్ధి కాంక్షించే రాష్ట్రం పెట్టుబడులకు నిధులను కేటాయించాలి, ప్రస్తుతం కేటాయించిన రూ.36,504 కోట్లతో అభివృద్ధి లక్ష్యాలను ఛేదించడం కష్టమే.

- డా. భరత్ భూషణ్ సింగ్, డైరెక్టర్, విజ్ఞాన్‌జ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్

సంక్షేమం, అభివృద్ధికి మధ్యస్థం



ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అటు సంక్షేమం, ఇటు అభివృద్ధికి మధ్యస్థంగా ఉంది. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు నిలబెట్టుకునేందుకు ప్రభుత్వం గట్టి కృషి చేస్తోందని అర్థమవుతోంది.

పవన్, తెలంగాణ విద్యార్థి శాఖ రాష్ట్ర అధ్యక్షుడు

విద్య, వైద్యానికి కేటాయింపులు సరిపోవు



విద్య, వైద్య రంగాలకు కేటాయించిన నిధులు ఏమాత్రం సరిపోవు. అతి కీలకమైన విద్య రంగానికి 23,108 కోట్లు, వైద్య ఆరోగ్యశాఖకు రూ.12,393 కోట్లు మాత్రమే కేటాయించారు. నగరాభివృద్ధిపై బడ్జెట్‌లో ఎలాంటి స్పష్టమైన హామీలు ఇవ్వలేదు. ఎక్కువ శాతం నిధులు నగరాల అభివృద్ధికి కేటాయించాలి.

- జూపల్లి సత్యనారాయణ, కూకట్‌పల్లి కార్పొరేటర్

వ్యక్తి అదృశ్యం

బాలానగర్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): వ్యక్తి అదృశ్యమైన ఘటన బాలానగర్ ఠాణా పరిధిలో జరిగింది. సీఐ టి. నర్సింహరాజు కథనం ప్రకారం.. బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గిరినగర్‌లో తాహెరాబేగం తన ఇద్దరు కుమారులతో కలిసి జీవిస్తోంది. చిన్న కుమారుడు షేక్ ఖదీర్ (35) రంజాన్ ఉపవాస దీక్షల కారణంగా ఈ నెల 17న తెల్లవారుజామున 5 గంటలకు తల్లితో కలిసి భోజనం చేసి పడుకున్నాడు. మధ్యాహ్నం తల్లి లేచి చూసే సరికి కొడుకు కనిపించలేదు. పనిమీద బయటకు ఉంటానని మంగళవారం సాయంత్రం వరకు ఎదురు చూసింది. కుమారుడు తిరిగి రాకపోవడంతో ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాలానగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. అయితే తన కుమారుడితో వ్యాపారం చేస్తున్న జహంగీర్ అనే వ్యక్తిపై తమకు అనుమానం ఉన్నదని తల్లి తాహెరాబేగం ఫిర్యాదులో పేర్కొనడంతో పోలీసులు జహంగీర్ కోసం గాలిస్తున్నట్టు సమాచారం.



మహిళలతో కలిసి కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

ఘనంగా మహిళా దినోత్సవం

బాలానగర్, మార్చి 19(ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ మహిళా నాయకురాలు సుజాతాగౌడ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. వేడుకలకు కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి హాజరై కేకును కట్‌చేసి మహిళా నేతలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మహిళలు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఖబడ్దార్

● కూకట్‌పల్లి బీఆర్ఎస్ ఎస్సీసెల్ అధ్యక్షుడు విష్ణు

కూకట్‌పల్లి, మార్చి 19(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గంతో ఏమాత్రం సంబంధంలేని వారు ఎమ్మెల్యే కృష్ణారావుపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఉరుకోబోమని కూకట్‌పల్లి ఎస్సీసెల్ అధ్యక్షుడు బొట్టు విష్ణు, బాలానగర్ అధ్యక్షుడు దర్శనం శాకయ్య హెచ్చరించారు. కూకట్‌పల్లిలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ. మాదిరెడ్డి యుగంధర్‌రెడ్డి సోషల్ మీడియాలో తనకు ఇష్టం వచ్చినట్లుగా ఎమ్మెల్యేపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. నియోజవర్గ ప్రజలు తమ ఓటుతోనే సమాధానం ఇచ్చారని గుర్తుంచుకోవాలన్నారు. ఉమ్మడి ఖైరతాబాద్ నుంచి కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటున్న ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తే తగిన గుణపాఠం చెబుతామన్నారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులు చేస్తున్న వసూళ్లు, అరాచకాలను త్వరలోనే



సమావేశంలో మాట్లాడుతున్న బొట్టు విష్ణు, దర్శనం శాకయ్య తదితరులు

బయట పెడతామన్నారు. సమావేశంలో ఎస్సీసెల్ నాయకులు రత్నం, ప్రభాకర్, కృష్ణ, వెంకటేష్, మధు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లోని సమస్యలపై సంక్షేమ సంఘాల ఏకరువు

● పరిష్కరించాలని కార్పొరేటర్ వినతి

అల్లాపూర్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహ బేగం గురువారం కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. శ్రీ వివేకానంద నగర్‌లోని డివిజన్ వార్డు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్షులు, ప్రతినిధులు తమ కాలనీల్లో సమస్యలను సమావేశంలో ఏకరువు పెట్టి పరిష్కరించాలని కోరుతూ కార్పొరేటర్‌కు వినతిపత్రాలు అందజేశారు. సమావేశంలో ప్రధానంగా వేసవి దృష్ట్యా విద్యుత్ అవసరాలు, నీటి సరఫరాకు సంబంధించిన అంశాలను పలు కాలనీల ప్రతినిధులు లేవనెత్తారు. అన్ని శాఖలు, విభాగాల అధికారులతో సమన్వయ చేసుకొని ఆయా సమస్యలను క్రోడీకరించి సమగ్ర పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ సూచించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు కూడా సమాచారాన్ని అందజేసి నిధుల కోసం సిఫార్సు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో ఎండీ గౌసుద్దీన్, వీరారెడ్డి, బాబా



కాలనీల సంక్షేమ సంఘం ప్రతినిధులతో సమావేశమైన కార్పొరేటర్ సబీహ బేగం

జాహెద్ షరీఫ్, నాగుల సత్యం, లింగాల ఐలయ్య, జితేందర్, హమీద్, ఎ. విఠలయ్య, రవీందర్, పలు కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న కళాసిల్క్ హస్తకళా చేనేత ప్రదర్శన

కూకట్‌పల్లి, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): బోరబండ చౌరస్తాలో మోతీనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కళా సిల్క్స్ హస్తకళా చేనేత ప్రదర్శన మహిళలను ఆకట్టుకుంటోంది. మంగళగిరి, ఉప్పాడ, వెంకట గిరి, భాగల్‌పూర్, కాంతావర్క్స్, హ్యాండ్ బ్లాక్, ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కళంకారి, బెంగాల్ కాటన్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనర్ జాకెట్‌లు, లక్నోచికాన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జ్యువెలరీ వంటివి మహిళలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.





ప్రదర్శనలోని వస్త్రాలను, ఇతర వస్తువులను పరిశీలిస్తున్న కొనుగోలుదారులు

దేశవ్యాప్తంగా 14 నగరాలకు చెందిన చేనేతకారులు తమ ఉత్పత్తులను 70కి పైగా స్టాల్స్‌లో వినియోగదారుల కోసం అందుబాటులో ఉంచారు. ప్రదర్శన వారం రోజులు కొనసాగుతుందని, ప్రవేశం ఉచితమని నిర్వాహకులు వినోద్ నేగి తెలిపారు.

ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా కృషి

● రాజకీయ పార్టీలతో సమావేశంలో నిర్ణయం

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం ఈఆర్‌ఓ (ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్) బి.వంశీకృష్ణ మూసాపేటలోని జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఎంఐఎం నుంచి ఎం.శివశంకర్, మహ్మద్ అజహర్, బీజేపీ నుంచి టి.నాగేశ్వరరావు, కె. శ్రీలత, సీపీఐ నుంచి జి. కృష్ణ, కాంగ్రెస్ నుంచి జి.రాఘవేందర్, తూము సంతోష్ కుమార్, జె.సునీల్ కుమార్ యాదవ్, టీడీపీ నుంచి పి.వాసుదేవరావు హాజరయ్యారు. కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల తొలగింపు, చిరునామా మార్పు, చేర్పు గురించి రాజకీయ పార్టీల నాయకులు అడిగిన సందేహాలను ఈఆర్‌ఓ నివృత్తి చేశారు. గేటెట్ కమ్యూనిటీల్లో ఓటర్లను చేర్చడం, బీఎల్‌ఓల నిర్లక్ష్యం గురించి చర్చించారు. వివిధ పార్టీలు ఇచ్చే సూచనలు, సలహాలు స్వీకరించి తదుపరి ఓటరు జాబితా రూపకల్పన, అర్హులైన ప్రతి



రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమైన ఈఆర్‌ఓ వంశీకృష్ణ

ఒక్కరూ ఓటు వేసేందుకు కృషి చేద్దామని తీర్మానించారు. సమావేశంలో ఏఈఆర్‌ఓ కె.శ్రీనివాస్, డీటీ ఎలక్షన్స్ ఎస్.ప్రభుదాస్, సీనియర్ అసిస్టెంట్ ఎలక్షన్స్ బి.సత్యరాజు పాల్గొన్నారు.

అవ్వా .. బాగున్నావా !

● వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరించిన కేటీఆర్

ఓల్డుబోయినపల్లి, మార్చి 19(ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్‌లో ఇఫ్తార్ విందులో పాల్గొనేందుకు వచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 20 నిమిషాల పాటు కార్పొరేటర్ ముద్దం నర్సింహ్మా యాదవ్ కుటుంబ సభ్యులతో గడిపాడు. వారితో సెల్ఫీలు, ఫొటోలు దిగి వారిచ్చిన ఆతిథ్యాన్ని స్వీకరించి తనకు ఇష్టమైన కాఫీ పెట్టించుకుని తాగారు. ఫొటోలు దిగుతున్న సమయంలో ముద్దం నర్సింహ్మా యాదవ్ తల్లిని ఆలింగనం చేసుకుని అవ్వా బాగున్నావా... ముద్దం అన్న నిన్ను బాగా చూసుకుంటున్నాడా... లేకుంటే చెప్పు మా ఇంటికి తీసుకెళ్తా అని ఆమెతో ఆప్యాయంగా అన్నారు. ఈ వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. రాజకీయ పరంగా కాకుండా కేటీఆర్ ఆప్యాయతను నెటిజన్లు పొగడ్తలతో ముంచెత్తుతున్నారు.



కార్పొరేటర్ నర్సింహ్మాయాదవ్ తల్లితో మాట్లాడుతున్న మాజీ మంత్రి కేటీఆర్



వడ్డెపల్లి రాంచందర్‌ను సత్కరిస్తున్న కర్క నాగరాజు, హెచ్‌ఏఎల్ దళిత నాయకులు

మర్యాదపూర్వక కలయిక

బాలానగర్, మార్చి 19(ఆంధ్రజ్యోతి): జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డెపల్లి రాంచందర్‌ను ఆలిండియా అంబేడ్కర్ యువజన సంఘం గ్రేటర్ అధ్యక్షుడు కర్క నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం నగరానికి వచ్చిన ఆయనను నాగరాజు తదితరులు కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఏఎల్ దళిత నాయకులు, పి. నవీన్‌కుమార్, డి. వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తలనుద్దేశించి ప్రసంగిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్

రేవంత్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారు

● కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్

బాలానగర్, మార్చి 19(ఆంధ్రజ్యోతి): ద్వితీయశ్రేణి కార్యకర్తల పోరాట పటిమతోనే కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలోకి వచ్చిందని ఆ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపిన నేపథ్యంలో నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల నాయకులు, పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలతో బాలానగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, పార్టీ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్ కల్పించారని అన్నారు. మాట తప్పని నేతగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

ఫతేనగర్ డివిజన్‌కు చెందిన రామకృష్ణకు మంజూరైన రూ. 60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అతని కుటుంబసభ్యులకు బండి రమేష్ బుధవారం పార్టీ కార్యాలయంలో అందజేశారు.



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ బిల్లును అసెంబ్లీలో పెట్టి ఆమోదింపజేశారని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి మాజీ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డి అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించినందుకు సీఎం చిత్రపటానికి కేపీహెచ్‌బీలో క్షీరాభిషేకం చేశారు. రాజకీయంగా బీసీలకు మరింత ప్రాధాన్యం దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

- (కేపీహెచ్‌బీకాలనీ,ఆంధ్రజ్యోతి)

ఆటోను ఢీకొన్న కారు

● ఆటో డ్రైవర్‌కు గాయాలు

బాలానగర్, మార్చి 18(ఆంధ్రజ్యోతి): ప్రయాణికుడిని తీసుకొని వెళ్తున్న ఊబర్ ఆటోను వేగంగా దూసుకొచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజు కాలనీలో మంగళవారం ఈ ప్రమాదం జరిగింది. గాయాల పాలైన చిలుకానగర్‌కు చెందిన ఊబర్ ఆటో డ్రైవర్ మునావత్ సురేష్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆటో డ్రైవర్ బావమరిది రమేష్ ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్‌పై బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



బార్ అసోసియేషన్ ఎన్నికల నామినేషన్లు ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 19 (ఆంధ్ర జ్యోతి: కూకట్‌పల్లి కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. ఈనెల 27న జరగనున్న ఎన్నికల్లో అధ్యక్ష పదవి కోసం జి.శ్రీనివాస్‌రెడ్డి నామినేషన్ వేశారు. తొలిరోజు 30 మంది నామినేషన్లు వేశారు. ఈనెల 20న సాయంత్రం 4.30 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని అధికారులు తెలిపారు.

కోర్ బ్రాంచ్‌లపైనే మౌలిక సదుపాయాల భవిష్యత్

● నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ చైర్మన్ సహస్రబుదే



వర్క్‌షాప్‌లో పాల్గొన్న ఎన్‌బీఏ చైర్మన్ సహస్రబుదే, జేఎన్‌టీయూ వీసీ టీకేకే రెడ్డి తదితరులు

హైదరాబాద్ సిటీ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): దేశంలోని మౌలిక సదుపాయాల భవిష్యత్తు కోర్ బ్రాంచిలైన సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాల పైనే ఆధారపడి ఉందని నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్(ఎన్‌బీఏ) చైర్మన్ అనిల్ సహస్రబుదే అన్నారు. బుధవారం జేఎన్‌టీయూ వాటర్ రిసోర్సెస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్‌బీఏ వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వంతెనలు, రహదారులు, డ్యామ్స్ నిర్మించే సివిల్ ఇంజనీర్లు లేకపోతే వ్యవసాయం, నీటి వనరులకు ఇబ్బందులు తప్పవన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సును తొలగిస్తే టాటామోటార్స్, మారుతీ వంటి ఆటోమొబైల్ కంపెనీలకు ఇంజనీర్లను ఎక్కడి నుంచి తీసుకురావాలని ప్రశ్నించారు. సివిల్, మెకానికల్ కోర్సులపై తల్లిదండ్రులు, విద్యార్థులకు అవగాహన కల్పించాలని ప్రిన్సిపాల్స్‌కు, జేఎన్‌టీయూ అధికారులకు సూచించారు. కోర్ బ్రాంచ్‌ల్లో అధ్యాపకులుగా పనిచేస్తున్న వారు ఏఐ, డేటాసైన్స్ వంటి మైనర్ డిగ్రీలు పూర్తిచేస్తే.. కంప్యూటర్ సైన్స్ బోధించేందుకు ఏఐసీటీఈ అనుమతిస్తుందన్నారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులకు గుర్తింపు

విశ్వవిద్యాలయాల్లోని విద్యార్థులకు పూర్తిసమయం అందుబాట్లో ఉంటున్న కాంట్రాక్టు/అడ్‌హాక్ టీచింగ్ అసిస్టెంట్స్‌ను ఎన్‌బీఏ సెల్ఫ్ అసెస్‌మెంట్ రిపోర్టులో ఫ్యాకల్టీగానే పరిగణిస్తామని ఆయన స్పష్టం చేశారు. నేషనల్ పాలసీ ఫర్ ఎడ్యుకేషన్ ప్రకారం విద్యాసంస్థల నాణ్యతను మూల్యాంకనం చేయాల్సి ఉందన్నారు.

కన్సల్టెన్సీలను అప్రోచ్ కావొద్దు

ఎన్‌బీఏ అక్రిడిటేషన్ పోర్టల్‌లో డేటా ఫిల్లింగ్ కోసమని కాలేజీలు కన్సల్టెన్సీలను అప్రోచ్ కావాల్సిన అవసరం లేదని సహస్రబుదే స్పష్టం చేశారు. ఎన్‌బీఏ ఫార్మాట్లో అడిగిన డేటాను సమర్పిస్తే చాలన్నారు. భారత ప్రభుత్వం తీసుకువస్తున్న నేషనల్ డిజిటల్ ఆర్కిటెక్చర్ తరహా వ్యవస్థ ప్రపంచంలో మరెక్కడా లేదన్నారు. కార్యక్రమంలో ఎన్‌బీఏ సభ్య కార్యదర్శి అనిల్‌కుమార్ నాసా, ఒడిశా ఓపెన్ యూనివర్సిటీ వీసీ ఎస్ఎస్ పట్నాయక్, ఎంఎస్ రామయ్య యూనివర్సిటీ డీన్ రంగనాథ్, జేఎన్‌టీయూ వీసీ కిషన్‌కుమార్ రెడ్డి, రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, డైరెక్టర్లు కామాక్షి ప్రసాద్, గిరిధర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కమర్షియల్ విద్యుత్ బిల్లుల వసూళ్లకు స్పెషల్ డ్రైవ్

హైదరాబాద్ సిటీ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న కమర్షియల్ విద్యుత్ బిల్లుల వసూళ్లకు దక్షిణ డిస్కం అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. రంగారెడ్డి జోన్‌లో పాతబకాయిల వసూళ్లు, అండర్ డిస కనెక్షన్లు, కమర్షియల్ బిల్లుల వసూళ్లకు రంగారెడ్డి జోన్ డీఈటీ కోటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో నోడల్ టీమ్‌ను నియమించారు. నోడల్ టీంలో అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్, స్థానిక ఏడీఈ సభ్యులుగా ఉంటారు. బుధవారం బకాయిల వసూళ్లకు కాటేదాన్ తదితర ప్రాంతాల్లో స్థానిక ఆపరేషన్ వింగ్ ఇంజనీర్లతో కలిసి కమర్షియల్, కేటగిరి 3 సర్వీసులు పరిశీలించడంతో పాటు పాత బకాయిలు చెల్లించాలని వినియోగదారులకు సూచించారు. పలువురి నుంచి బకాయిలు వసూలు చేశారు. విద్యుత్ చౌర్యం, మీటర్ ట్యాంపరింగ్‌కు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తున్న అతిథులు

సినిమా నిర్మాణంలో కాస్ట్యూమ్స్ డిజైనింగ్ కీలక పాత్ర

రవీంద్రభారతి, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): సినిమా నిర్మాణంలో కాస్ట్యూమ్స్ డిజైనింగ్ కీలక పాత్ర పోషిస్తుందని సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ అన్నారు. బుధవారం రవీంద్రభారతిలోని పైడి జయరాజ్ ప్రివ్యూ థియేటర్‌లో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో నితన్ ఆధ్వర్యంలో 'కాస్ట్యూమ్స్ డిజైన్ ఇన్ సినిమా వర్క్‌షాప్'ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మూడు రోజులపాటు జరిగే ఈ వర్క్‌షాపును ఔత్సాహిక సినీ ప్రేమికులు వినియోగించుకోవాలన్నారు. సినిమా రంగంలో అనేక విభాగాల్లో కాస్ట్యూమ్స్ డిజైనింగ్ ఒకటని అయితే సినిమా నిర్మాణంలో ఇది అత్యంత ముఖ్య పాత్ర పోషిస్తుందని అన్నారు. చిన్న సినిమా, పెద్ద సినిమా అనకుండా అన్ని సినిమాల్లో కథకు తగినట్లు కాస్ట్యూమ్స్ ఉంటేనే సినిమా విజయం సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో శ్రీపాద్ మాచర్ల, అక్షరకుమార్ తదితరులు పాల్గొని నిర్వాహకుడు నితిన్‌రెడ్డిని సత్కరించి అభినందించారు.


అధికారులతో కలిసి భూసేకరణ పనులను పరిశీలిస్తున్న అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయుడు

హెచ్‌సిటీ పనులకు భూసేకరణ పూర్తి చేయండి

హైదరాబాద్ సిటీ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్‌లో ట్రాఫిక్ ఇబ్బందులను తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హెచ్-సిటీ పనులు ప్రారంభించేందుకు కావాల్సిన భూ సేకరణను త్వరితగతిన పూర్తిచేయాలని జీహెచ్‌ఎంసీ అడిషనల్ క మిషనర్ శివకుమార్ నాయుడు అధికారులను ఆదేశించారు. సికింద్రాబాద్ జోన్‌లో పలు ప్రాంతాల్లో బుధవారం ఆయన పర్యటించారు. పాటిగడ్డ ఆర్‌ఓబీ, రసూల్ పుర ఫ్లైఓవర్, ఏఓసి చుట్టూ ప్రత్యామ్నాయ రోడ్డు నిర్మాణం, ఆర్‌కేపురం, చిలకలగూడ ఆర్‌యూబీ పనులకు స్థలాలను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ఈఈ రోహిణి, టౌన్ ప్లానింగ్ అధికారులు, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాములు నాయక్ పాల్గొన్నారు.



జాతీయ ప్రిజన్ సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర జైళ్ల శాఖ మాజీ ఐజీ ఎ.నరసింహ తదితరులు

నేడు, రేపు ఎంసీహెచ్‌ఆర్డీలో ప్రిజన్ కాన్ఫరెన్స్

పంజాగుట్ట, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): ప్రిజన్ సంస్థ ఆధ్వర్యంలో జైళ్లను పరివర్తన కేంద్రాలుగా ఏ విధంగా తీర్చిదిద్దాలి అనే అంశంపై దేశంలోనే మొట్టమొదటిసారిగా రెండు రోజుల పాటు నేషనల్ ప్రిజన్ కాన్ఫరెన్స్-2025 జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవనరుల అభివృద్ధి సంస్థలో ఈ నెల 20, 21 తేదీల్లో నిర్వహిస్తున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన జైళ్ల శాఖ అధికారులు, సీనియర్ ఐపీఎస్ అధికారులు, విద్యావంతులు, మేధావులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విశ్వవిద్యాలయాల ఉపకులపతులు తదితరులు పాల్గొంటారని రాష్ట్ర జైళ్ల శాఖ మాజీ ఐజీ, ప్రిజన్ వరల్డ్ సంస్థ ఉపాధ్యక్షుడు ఎ.నరసింహ తెలిపారు.

బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సదస్సుకు సంబంధించిన బ్రోచర్‌ను సంస్థ సభ్యులు ఎ.అశోక్‌కుమార్, బినీత్ సింగ్, ఎల్.ఎం.చౌదరి,వినోద లక్ష్మితో కలిసి ఆవిష్కరించారు. సదస్సును గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ ప్రారంభిస్తారని, రెండో రోజు ముగింపు సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. డీజీపీ జితేందర్, సంస్థ అధ్యక్షుడు, రాష్ట్ర జైళ్ల శాఖ మాజీ డీజీ వీకే సింగ్ తదితరులు హాజరవుతారని ఆయన చెప్పారు.

పర్యావరణంపై ప్లాస్టిక్ కాలుష్యం

● కొత్త రోగాలను కొనితెచ్చుకున్నట్టే

● మార్పు అవసరమంటున్న వైద్యులు

కుత్బుల్లాపూర్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ పేరు వింటేనే భయపడే రోజులు వస్తున్నాయి. మానవ జీవితంతో పాటు పెనవేసుకున్న ప్లాస్టిక్ భూతం ప్రస్తుతం ఆరోగ్యానికి శాపంగా మారనుంది. ప్లాస్టిక్ వినియోగం వల్ల అనేక దుష్ప్రభావాలు కలుగుతాయని వైద్యులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ప్లాస్టిక్ వినియోగంతో కొత్త రోగాలను కొనితెచ్చుకున్నట్టే అవుతుంది. సత్వరమే ఈ భూతాన్ని తగ్గించకుంటే భవిష్యత్‌లో ఇబ్బందులు తప్పవు.

అనారోగ్య సమస్యలు

ప్లాస్టిక్ తయారీలో ఉపయోగించే రసాయనాలు క్యాన్సర్ కారకాలుగా గుర్తించారు. ప్లాస్టిక్‌లోని కొన్ని రసాయనాలు హార్మోన్ల వ్యవస్థను దెబ్బతీస్తాయి. ఇది పునరుత్పత్తి, థైరాయిడ్, శ్వాసకోశ, బ్రోన్కైటిస్ సమస్యలు, రోగ నిరోధక శక్తి తగ్గుతుంది. వీటివల్ల గర్భిణీలకు ఇబ్బందులు, పుట్టబోయే పిల్లలకు జన్యుపర లోపాలు కలుగుతాయని, పిల్లల ఎదుగుదలతో పాటు వారి ప్రవర్తనలో లోపాలు వస్తాయని వైద్యులు తెలుపుతున్నారు.

ప్లాస్టిక్ మట్టిలో కరగడానికి 100 నుంచి 200 సంవత్సరాలు పడుతుంది. దానివల్ల భూమి విషపూరితమై భూమిలో ఏమి పండించినా అవి కూడా విషపూరితంగా మారతాయి. ప్లాస్టిక్ తయారీ పరిశ్రమలపై దృష్టి సారించాలి. వీటిల్లో పనిచేసే కార్మికులకు దానిలోని విష వాయువులు ఊపిరితిత్తుల్లో చేరి రోగాల బారిన పడతారు.

ఫాస్ట్ ఫుడ్ కల్చర్‌తో పెను ప్రమాదం..

నగరాలతోపాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ ఉద్యోగాలు, పనులతో బిజీగా మారుతున్నారు. ఈ నేపథ్యంలో ఇంటికి చేరుకున్నాక అలిసిపోయి ఉండటంతో భోజనం తయారు చేసుకునేందుకు వెనుకడుగు వేస్తున్నారు. దీంతో తక్షణమే హోటళ్లు, బేకరీలు, రెస్టారెంట్లలో లభించే భోజనాలను ఆర్డర్ చేసుకుంటున్నారు. అక్కడ వేడి వేడి వంటకాలను ప్లాస్టిక్ కవర్లలో ప్యాక్ చేసి ఇస్తుంటారు. వేడి వల్ల ప్లాస్టిక్ కవర్లలోని రసాయనాలు కరిగి భోజనంలో కలుస్తాయని, వాటిని భుజించడం వల్ల అనారోగ్యాలకు గురవుతున్నారని వైద్యులు తెలుపుతున్నారు. అదేవిధంగా పండ్లు, కూరగాయలు, టీ, పండ్ల రసాలను ప్లాస్టిక్ కవర్లలోనే తెస్తున్నారు. వీటివల్ల కూడా ప్రమాదమే.


జీడిమెట్ల సబ్‌స్టేషన్ సమీపంలో ప్లాస్టిక్ కవర్లలో కూరగాయాలను విక్రయానికి పెట్టిన నిర్వాహకులు


ప్లాస్టిక్ బ్యాగ్‌లో పండ్లను తీసుకెళ్తున్న వ్యక్తి

మార్పు రావాలి



ప్లాస్టిక్ ఉపయోగాన్ని వీలైనంత వరకు తగ్గించాలి. ప్లాస్టిక్ బదులుగా దుస్తుల సంచులు, కాగితపు సంచులు, మట్టి పాత్రలను ఉపయోగించాలి. గాజు, స్టీల్ పాత్రలు వాడాలి. ప్లాస్టిక్ వ్యర్థాలను సరైన పద్ధతిలో రీసైక్లింగ్ చేయాలి. ప్రభుత్వం ప్లాస్టిక్ వాడకం తగ్గించడానికి తగిన చర్యలు తీసుకుంటుంటుంది. ఇందుకు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తాం. ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడడానికి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం మనందరి బాధ్యత.

- నవనీత, ప్రభుత్వ వైద్యురాలు, షాపూర్‌నగర్

బడ్జెట్‌పై ఎవరేమన్నారంటే

గ్రేటర్‌కు సున్నా : ఎమ్మెల్యే



దుండిగల్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో గ్రేటర్‌కు రూపాయి కూడా ఇవ్వలేదు. కోట్లు కేటాయిస్తామని ఎన్నికల సమయంలో హామీనిచ్చారు. అతీ గతీ లేదు. మెట్రో గురించి ఊసే లేకుండా కేంద్రంపై ఆధారపడేలా చేసింది. ఫ్యూచర్ సిటీ పేరుతో అత్యుత్సాహం తప్ప ఉన్న సిటీకీ ఒరిగిందేమీ చేయలేదు.

కేటాయింపులు లేవు



వైద్య, విద్య, కార్మిక రంగాల బలోపేతానికి బడ్జెట్‌లో సరైన కేటాయింపులు లేవు. కార్మికులను పర్మినెంట్ చేయాలని అనేక సంవత్సరాల నుంచి పోరాటాలు చేస్తుంటే, బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయిస్తామని చెప్పి వాటికి 10 శాతం కేటాయించకపోవడం దారుణం.

- ఉమామహేశ్వర్, సీపీఐ మండల కార్యదర్శి

విద్యారంగానికి పెద్దపీట



ఈ బడ్జెట్‌లో విద్యారంగానికి పెద్దపీట వేస్తూ ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేయడం వల్ల పేద విద్యార్థులకు లబ్ధి చేకూరుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా ఐఐటీ, జేఈఈ, నీట్ కోచింగ్ ఇవ్వడం వల్ల విద్యార్థులు భవిష్యత్‌లో శిఖరాలకు ఎదిగేందుకు ఉపయోగపడుతుంది.

- మహేష్, ఐటీ ఉద్యోగి

హామీల అమలులో విఫలం



బడ్జెట్‌పై కుత్బుల్లాపూర్ సీపీఎం మండల కార్యదర్శి కె.లక్ష్మణ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలుచేయలేదు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం హామీల అమలులో విఫలమైంది. సంక్షేమ పథకాల అమలులో పూర్తిగా విఫలం అయ్యారు.

- కె.లక్ష్మణ్, సీపీఎం మండల కార్యదర్శి


పుస్తకాలను పరిశీలిస్తున్న గ్రంథాలయ చైర్మన్, మాజీ డీజీపీ, గ్రామస్తులు

పౌర పట్టణ కేంద్రం ప్రారంభం

దుండిగల్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ గ్రామంలో మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ సౌజన్యంతో పౌర పట్టణ కేంద్రాన్ని మహారాష్ట్ర మాజీ డీజీపీ వెంకటేశం గుప్తతో కలిసి గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో గ్రంథాలయం ప్రారంభించడం యువతకు వృద్ధులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సురేష్, మాజీ సర్పంచ్ కావలి గణేష్, మాజీ కౌన్సిలర్లు, పలు పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఓల్డ్ హైదరాబాద్ రోడ్డుకు దారివ్వాలి

దుండిగల్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : మల్లంపేట గ్రామంలో ఓల్డ్ హైదరాబాద్ రోడ్డును ప్రారంభించి రాకపోకలకు అవకాశం కల్పించాలని బీజేపీ నాయకులు ఎంబరి ఆంజనేయులు ఆధ్వర్యంలో బుధవారం ప్రణీత్ అంటిల్లా గేటు ముందు ధర్నా చేపట్టారు. ఆందోళనకారులు మాట్లాడుతూ మల్లంపేటలో ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందుల పాలవుతున్నారని, విద్యార్థులు సకాలంలో పాఠశాలలకు చేరుకోలేకపోతున్నారని అన్నారు. మున్సిపల్ కమిషనర్‌కు ఈ విషయమై విన్నవించి రోడ్డును తెరిపించేవిధంగా చూడాలని డిమాండ్ చేశారు. మల్లంపేట చుట్టూ ఉన్న అనేక కాలనీలకు ప్రధానంగా ఒకే రోడ్డును ఉపయోగించాల్సి వస్తోంది. దీంతో ట్రాఫిక్ సమస్య జఠిలంగా మారుతోంది. పీవీఆర్ కాలనీ గేటు తెరిపించి బైక్‌లు, కార్లు వెళ్లడానికి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో మున్సిపల్ కమిషనర్ స్పందించి పీవీఆర్ గేటును ఓపెన్ చేసేవిధంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ ఆందోళనలో బాలకృష్ణ, కొండా శ్రీకాంత్, నవీన్, భిక్షపతి, అర్కల నాని, లైట్ల శ్రీను, కృష్ణ, మాల రాజు, కొండా లక్ష్మణ్, శ్రీను, సుబ్బారావు, అప్పారావు, శ్రీనివాస్, మల్లంపేట వాసులు ఉన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే ఎన్యూమరేటర్ల ధర్నా


కుత్బుల్లాపూర్ సర్కిల్ ముందు ధర్నా చేస్తున్న ఎన్యూమరేటర్లు

కుత్బుల్లాపూర్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో విధులు నిర్వహించిన ఎన్యూమరేటర్లు రోడ్డెక్కారు. నెల రోజుల పాటు విధులు నిర్వహించామని, ఇప్పటివరకు జీతం ఇవ్వలేదని, మాకు న్యాయం చేయాలని బుధవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. స్పందించిన డీసీ నర్సింహ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీనివ్వడంతో ధర్నాను విరమించారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్


నిజాంపేట కార్పొరేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కొత్త చైర్లు

మున్సిపల్ ఆఫీసులో చైర్లు, ఫ్యాన్లు ఏర్పాటు

నిజాంపేట్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం సమస్యల వలయం అనే శీర్షికన ఈ నెల 7న 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. తుప్పు పట్టిన కుర్చీలు, ఫ్యాన్‌లను తొలగించి నూతన చైర్లు, ఫ్యాన్‌లను అధికారులు ఏర్పాటు చేశారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత


అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న అధికారులు

గాజులరామారం, మార్చి 19(ఆంధ్రజ్యోతి): కాలనీ సొసైటీ కోసం సంక్షేమసంఘం సభ్యులు కేటాయించిన స్థలాన్ని దొంగ పత్రాలతో స్థానికంగా కొంతమంది నోటరి చేయించుకుని, ఆ భూమిలో కాంపౌండ్ వాల్, గదులు నిర్మించారు. ఈ విషయమై కాలనీ సొసైటీ సభ్యులు గతంలో హైడ్రా, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో బుధవారం హైడ్రా కమిషనర్ ఆదేశాలతో గాజులరామారం మున్సిపల్ అధికారులు గాజులరామారం డివిజన్‌లోని మహదేవపురంలో ఉన్న మెచ్ బ్లాక్ కాలనీలో కూల్చివేతలు చేపట్టారు.


హసిని ఫస్ట్ ఎయిడ్ క్లీనిక్‌ను సీజ్ చేసి నోటీసులు అందిస్తున్న జిల్లా వైద్యాధికారి డాక్టర్ సి.ఉమాగౌరి

ఫస్ట్ ఎయిడ్ క్లీనిక్‌ల సీజ్

జీడిమెట్ల, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్టలో అనుమతులు లేకుండా, అర్హతలేని నకిలీ డాక్టర్లతో నిర్వహిస్తున్న హసిని ఫస్ట్ ఎయిడ్ క్లీనిక్‌ను జిల్లా వైద్యశాఖ అధికారులు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి సీజ్ చేశారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ సి.ఉమాగౌరి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. శివనాగుల శ్రీనివాస్ అనే వ్యక్తి క్లినిక్ నిర్వహిస్తున్నాడు. మూడు పడకలు, యాంటిబయోటిక్స్, సర్జికల్ ఎక్విప్‌మెంట్, మల్టీ-పారామీటర్ పేషెంట్, మానిటర్స్, బ్లడ్ శాంపిల్ కలెక్షన్ వెక్యుటైనర్స్ వంటి వైద్య పరికరాలు అనధికారింగా ఉపయోగిస్తున్నారని తనిఖీలో నిర్ధారించారు.

అంతేకాక ఫార్మ్-డి అర్హత ఉన్న ప్రతీక్ అనే వ్యక్తి నకిలీ జనరల్ ఫిజీషియన్‌గా ఈ క్లినిక్‌ను సందర్శించి చికిత్సలు అందిస్తున్నట్టు గుర్తించారు. చట్టాన్ని ఉల్లంఘిస్తూ అక్రమంగా ఆలోపతిక్ మందులు అందించడంతో పాటు, ప్రజల జీవితాలను ప్రమాదంలోకి నెడుతున్నట్టు తేలినందున క్లీనిక్‌ను సీజ్ చేసినట్టు డాక్టర్ సి.ఉమాగౌరి నోటీసులు జారీ చేశారు. ఈ దాడుల్లో డాక్టర్ వినోద్, డీపీఎంఓ జోసెఫ్ పాల్గొన్నారు.

బాచుపల్లిలో

నిజాంపేట్,మార్చి19(ఆంధ్రజ్యోతి): బాచుపల్లిలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా నిర్వహిస్తున్న సహజ పాలీ క్లినిక్, బుచ్చిబాబు ఫస్ట్‌ఎయిడ్ సెంటర్‌ను మేడ్చల్ మల్కాజిగిరి వైద్యాధికారి డాక్టర్ సి.ఉమాగౌరి బుధవారం సీజ్‌చేశారు. అర్హతలేని డాక్టర్లు ప్రజల జీవితాలత చెలగాటమాడుతున్నారన్నారు. డాక్టర్ ఉమాగౌరి సీజ్ చేసినోటీసులు జారీ చేశారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి


అమీర్‌కుమార్ పహడి (ఫైల్)

పేట్‌బషీరాబాద్, మార్చి 19(ఆంధ్రజ్యోతి): అతిగా మద్యం సేవించి, గుండె నొప్పితో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఒడిశాకు చెందిన అమీర్‌కుమార్ పహడి(42) బతుకు దెరువుకోసం వలస వచ్చి మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లిలోని అపర్ణ తులిఫ్ బ్లాక్ 502లో కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. అతడు అదే ఒడిశాకు చెందిన సుస్మితని ప్రేమించి పెళ్లి చేసుకొన్నాడు. వారికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. వీరి దాంపత్యం 15 సంవత్సరాలు సజావుగా సాగింది. ఇటీవల అమీర్‌కుమార్ పహడి మద్యం తాగి ఇంటికి రావడంతో భార్య మద్యం తాగవద్దని భర్తను మందలించడంతో వారిరువురి మధ్య ఘర్షణ జరిగింది. దీంతో సుస్మిత నాలుగురోజుల క్రితం పుట్టింటికి వెళ్లిపోయింది. మంగళవారం రాత్రి 9 గంటలకు సుస్మిత ఫోన్ చేస్తే మాట్లాడాడు. బుధవారం ఉదయం మరలా ఫోన్‌చేయగా స్పందించలేదు. దీంతో అనుమానం వచ్చి భార్య పక్కన వాళ్ళకు ఆరా తీయమని చెప్పడంతో వారు చూసేసరికి పడిపోయి ఉన్నాడు. దీంతో అతను అతిగా మద్యం సేవించడం, లేదా గుండెపోటుతో మృతిచెంది ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు.

ఊరు వెళ్ళి వచ్చేసరికి ఇల్లు గుల్ల

గాజులరామారం, మార్చి 19(ఆంధ్రజ్యోతి): ఊరు వెళ్ళివచ్చేసరికి ఇల్లుగుల్ల చేసిన సంఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గాజులరామారం వీనస్ ఎన్‌క్లేవ్‌లో నివాసం ఉండే జాఫర్‌మియా స్థానికంగా వెల్డింగ్ పని చేస్తుంటాడు. రంజాన్ పండుగ సందర్భంగా కర్నూల్‌లో కుటుంబ సభ్యులను కలిసేందుకు ఈ నెల 6న కుటుంబంతో సహా కర్నూలు వెళ్ళాడు. 18న తిరిగి ఇంటికి వచ్చిచూడగా ఇంటి తాళాలు పగులగొట్టి ఉన్నాయి. ఇంటి లోపలికి వెళ్ళి పరిశీలించగా బీరువా తెరుచుకొని ఉండటంతో దొంగతనం జరిగినట్లు గ్రహించాడు. బీరువాలో చూడగా 20 తులాల బంగారం, లక్ష రూపాయల వెండి, రూ.15వేల నగదు దొంగిలించారని పోలీసులకు జాఫర్‌మియా ఫిర్యాదు చేశాడు. కేసున మోదు చేసుకొన్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గ్రానైట్ బండలు మీదపడి కార్మికుడి మృతి


పప్పు యాదవ్(ఫైల్)

పేట్‌బషీరాబాద్, మార్చి 19(ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు గ్రానైట్ రాళ్లు మీదపడటంతో తీవ్రంగా గాయపడిన ఓ కూలీ మృతి చెందాడు. మధ్యప్రదేశ్‌లోని సత్నా జిల్లా, బిస్లాపూర్ గ్రామానికి చెందిన పప్పుయాదవ్(40) బతుకు దెరువు కోసం నగరానికి వచ్చి కూలీగా జీవిస్తున్నాడు. కుత్బుల్లాపూర్ గ్రామంలో నివసిస్తున్నాడు. ఇతడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. 19వ తేదీ మధ్యాహ్నం 12.30 సమయంలో దండమూడి ఎన్‌క్లేవ్‌లో గ్రానైట్ బండలు దింపటానికి వచ్చాడు. బండలు దించుతుండగా బండలు జారి పప్పుయాదవ్‌పై పడ్డాయి. ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చెరువులకు జలకళ తెస్తాం

● సుందరీకరణతో ఆహ్లాదకర వాతావరణం ● శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



చెరువుల సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, కంపెనీ ప్రతినిధులు

మియాపూర్, మార్చి19 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చెరువులకు మహర్దశ వచ్చిందని చెరువులను సుందరీకరించి కాపాడటంతో పాటు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందిస్తున్నామని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం మియాపూర్ డివిజన్ పరిధిలోని పటేల్‌చెరువు, పెద్దకుడి చెరువు, రామసముద్రం కుంటచెరువు, నాయనమ్మకుంట చెరువుల సుందరీకరణ పనులకు ఆయన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మన భవిష్యత్ తరాలకు ఆస్తులు కాదు మంచి ఆరోగ్యం, ప్రశాంతమైన జీవితం ఇవ్వాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. పటేల్‌చెరువు, పెద్దకుడి చెరువు, నాయనమ్మకుంట చెరువులను నెక్సస్ సెలెక్ట్‌మాల్స్ కంపెనీ, ఐజీయూజీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుల సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుందరీకరణ పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. చెరువులకు జలకళతో గ్రామీణ వాతావరణం నెలకొల్పడమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. చెరువులను దత్తత తీసుకుని అభివృద్ధి చేసేవారు దేవుళ్లతో సమానమని పేర్కొన్నారు. కార్యక్రమంలో నెక్సస్ సెలెక్ట్‌మాల్స్ హైదరాబాద్ సెంటర్‌హెడ్ విషాంత్ దుగ్గల్, ట్రస్ట్ ముంబయ్ హర్షబర్ధ, ఐజీయూఎస్ ప్రతినిధులు నికిత్‌కుమార్, ఈదర ఫణీంద్ర, ఐటీ సంస్థ ప్రతినిధులు రామ్ బొట్ల, చైతన్య, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇది ప్రజారంజక బడ్జెట్ : ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్, మార్చి19(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రజారంజక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఆయన మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాలు ఎస్సీఎస్టీ, మైనార్టీలు, చేనేత కార్మికులు, పారిశ్రామిక రంగం, వైద్యరంగానికి పెద్దపీట వేశారన్నారు. గృహజ్యోతి, ఉచిత విద్యుత్, ప్రభుత్వ పాఠశాలలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించారని, ప్రభుత్వ పథకాల అమలుకు బడ్జెట్‌లో సముచిత స్థానం కల్పించడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

కరెంట్ షాక్‌తో కార్మికుడి మృతి

● మరొకరికి తీవ్రగాయాలు



రామకృష్ణ మృతదేహం

గచ్చిబౌలి, మార్చి19 (ఆంధ్ర జ్యోతి): విద్యుత్ మరమ్మతులు చేసే క్రమంలో స్తంభాన్ని పైకి లేపుతుండగా తీగలు తగలడంతో షాక్‌తో ఓ కార్మికుడు మృతిచెందగా, మరో కార్మికుడు తీవ్ర గాయాల పాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటన బుధవారం శేరిలింగంపల్లి సర్కిల్ శ్రీరాంనగర్ ఎ-బ్లాక్‌లో జరిగింది. వివరాల ప్రకారం.. ఏ-బ్లాక్‌లో నివాసం ఉంటున్న ఓ ప్రైవేట్ కాంట్రాక్టర్ ఏ-బ్లాక్‌లోని 347 విజయ్‌కుమార్ వద్ద ట్రాన్స్‌ఫార్మర్ బిగించేందుకు కాంట్రాక్ట్ కుదుర్చుకున్నాడు. దీంతో ఆ పనులను ఇద్దరు కూలీలకు అప్పగించాడు. బుధవారం రామకృష్ణ (35), రాజు బుధవారం పనులు చేస్తుండగా విద్యుత్ స్తంభాన్ని క్రెయిన్‌తో పైకి లేపుతుండగా పక్కనే ఉన్న కరెంటు వైర్లు తగిలాయి. దీంతో ఇద్దరు కార్మికులు విద్యుత్ షాక్‌తో కుప్పకూలిపోయారు. రామకృష్ణ అక్కడికక్కడే మృతిచెందగా, గాయపడిన రాజును జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. రామకృష్ణ స్వస్థలం రాజమండ్రి కాగా ఆరునెలల క్రితం నగరానికి వచ్చి స్థిరపడ్డాడు. కాగా ఇంటి యజమాని విజయ్‌కుమార్ తనకేమీ సంబంధం లేదని రఘుబాబు అనే కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించానని చెప్పడం చర్చనీయాంశంగా మారింది. కాంట్రాక్టర్ జాడమాత్రం లేదు. రామకృష్ణ మృతిచెందిన విషయం తెలుసుకుని పారిపోయి ఉంటాడని భావిస్తున్నారు.

ఈ విషయంపై మాకు సంబంధం లేదు

అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరా ఆపడం కుదరదు. శ్రీరాంనగర్ ఏ-బ్లాక్‌లో పనులు జరుగుతున్నట్లు ఎలాంటి సమాచారం లేదు. ముందస్తు అనుమతులు తీసుకోకుండా పనులు చేయడం కరెక్టు కాదు. - ఏఈ కిశోర్

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు చరిత్రాత్మకం



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్, నాయకులు

మియాపూర్, మార్చి19 (ఆంధ్రజ్యోతి): దేశంలోనే తొలిసారిగా తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచిందని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. నియోజకవర్గంలో ఘనంగా సంబరాలు జరపాలన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు చరిత్రాత్మకమని ఇది సువర్ణాక్షరాలతో లిఖించతగ్గ రోజు అని అభివర్ణించారు. ఈ సందర్భంగా చందానగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, రిజర్వేషన్ కమిటీ చైర్మన్‌లు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



శేరిలింగంపల్లి జీహెచ్‌ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేస్తున్న శ్రీరాంనగర్ కాలనీవాసులు

మా కాలనీలో పీజీ హాస్టళ్లు వద్దు

గచ్చిబౌలి, మార్చి19, (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్ బీ, సీ బ్లాకుల్లో విచ్చలవిడిగా పీజీ హాస్టళ్లు నడుపుతున్నారని, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న వాటిపై చర్యలు తీసుకోవాలని శ్రీరాంనగర్ కాలనీవాసులు జీహెచ్‌ఎంసీ అధికారులకు ఫిర్యాదుచేశారు. ఈ మేరకు డిప్యూటీ కమిషనర్ ముకుంద్ రెడ్డికి సుమారు 50 మంది తరలి వచ్చి వినతి పత్రం సమర్పించారు. పీజీ హాస్టళ్ల వల్ల కాలనీలో అనేక సమస్యలు ఉత్పన్నమౌతున్నాయని, ముఖ్యంగా డ్రైనేజీ సమస్య, శానిటేషన్, విద్యుత్ సరఫరాలో అంతరాయం, వంటి అనేక సమస్యలకు గురవుతున్నామని వారు పేర్కొన్నారు. నివాస ప్రాంతాల్లో కమర్షియల్‌గా భవనాలను వాడుతున్నారని, వాటివల్ల ప్రభుత్వానికి పైసా ఆదాయం లేదని వివరించారు. దర్యాప్తు జరిపి నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పీజీ హాస్టళ్ల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

విద్యార్థి దశనుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలి : కార్పొరేటర్ రాగం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

గచ్చిబౌలి, మార్చి19, (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు.. తల్లిదండ్రులు, గురువులు చూపిన బాటలో నడచుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. బుధవారం శేరిలింగంపల్లి ఉన్నత పాఠశాల వార్షికోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. విద్యార్థి దశనుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలని, గురువులు చూపిన బాటలో నడుచుకొని మంచి ఫలితాలను తీసుకురావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.అంతకు ముందు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. అనంతరం ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్, టీచర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన



సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, మార్చి19 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఉషాముళ్లపూడి ప్రధాన రహదారిలోని ఎల్లమ్మ చెరువు వద్ద నూతనంగా నిర్మిస్తున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గోవింద్ హోటల్ చౌరస్తా నుంచి ఎల్లమ్మచెరువు వరకు జరుగుతున్న వరదనీటి పైపులైను పనులు పూర్తయ్యాయన్నారు. సీసీ రోడ్డు పనులు కూడా త్వరలోనే పూర్తిచేస్తామని తెలిపారు. ప్రధాన రహదారి కావడంతో ట్రాఫిక్‌ను మళ్లిస్తూ పనులను దశలవారీగా పూర్తిచేస్తున్నామని తెలిపారు. ఎల్లమ్మచెరువు వద్ద నిర్మిస్తున్న సీసీరోడ్డును నాణ్యత ప్రమాణాలతో యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని అధికారులకు, కాంట్రాక్టర్‌కు కార్పొరేటర్ తెలిజేశారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, కుమార్, రామకృష్ణ, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, కాంట్రాక్టర్ శంకర్ పాల్గొన్నారు.

కోర్ బ్రాంచ్‌లపైనే మౌలిక సదుపాయాల భవిష్యత్

● నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ చైర్మన్ సహస్రబుదే



వర్క్‌షాప్‌లో పాల్గొన్న ఎన్‌బీఏ చైర్మన్ సహస్రబుదే, జేఎన్‌టీయూ వీసీ టీకేకే రెడ్డి తదితరులు

హైదరాబాద్ సిటీ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): దేశంలోని మౌలిక సదుపాయాల భవిష్యత్తు కోర్ బ్రాంచిలైన సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాల పైనే ఆధారపడి ఉందని నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్(ఎన్‌బీఏ) చైర్మన్ అనిల్ సహస్రబుదే అన్నారు. బుధవారం జేఎన్‌టీయూ వాటర్ రిసోర్సెస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్‌బీఏ వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వంతెనలు, రహదారులు, డ్యామ్స్ నిర్మించే సివిల్ ఇంజనీర్లు లేకపోతే వ్యవసాయం, నీటి వనరులకు ఇబ్బందులు తప్పవన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సును తొలగిస్తే టాటామోటార్స్, మారుతీ వంటి ఆటోమొబైల్ కంపెనీలకు ఇంజనీర్లను ఎక్కడి నుంచి తీసుకురావాలని ప్రశ్నించారు. సివిల్, మెకానికల్ కోర్సులపై తల్లిదండ్రులు, విద్యార్థులకు అవగాహన కల్పించాలని ప్రిన్సిపాల్స్‌కు, జేఎన్‌టీయూ అధికారులకు సూచించారు. కోర్ బ్రాంచ్‌ల్లో అధ్యాపకులుగా పనిచేస్తున్న వారు ఏఐ, డేటాసైన్స్ వంటి మైనర్ డిగ్రీలు పూర్తిచేస్తే.. కంప్యూటర్ సైన్స్ బోధించేందుకు ఏఐసీటీఈ అనుమతిస్తుందన్నారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులకు గుర్తింపు

విశ్వవిద్యాలయాల్లోని విద్యార్థులకు పూర్తిసమయం అందుబాట్లో ఉంటున్న కాంట్రాక్టు/అడ్‌హాక్ టీచింగ్ అసిస్టెంట్స్‌ను ఎన్‌బీఏ సెల్ఫ్ అసెస్‌మెంట్ రిపోర్టులో ఫ్యాకల్టీగానే పరిగణిస్తామని ఆయన స్పష్టం చేశారు. నేషనల్ పాలసీ ఫర్ ఎడ్యుకేషన్ ప్రకారం విద్యాసంస్థల నాణ్యతను మూల్యాంకనం చేయాల్సి ఉందన్నారు.

కన్సల్టెన్సీలను అప్రోచ్ కావొద్దు

ఎన్‌బీఏ అక్రిడిటేషన్ పోర్టల్‌లో డేటా ఫిల్లింగ్ కోసమని కాలేజీలు కన్సల్టెన్సీలను అప్రోచ్ కావాల్సిన అవసరం లేదని సహస్రబుదే స్పష్టం చేశారు. ఎన్‌బీఏ ఫార్మాట్లో అడిగిన డేటాను సమర్పిస్తే చాలన్నారు. భారత ప్రభుత్వం తీసుకువస్తున్న నేషనల్ డిజిటల్ ఆర్కిటెక్చర్ తరహా వ్యవస్థ ప్రపంచంలో మరెక్కడా లేదన్నారు. కార్యక్రమంలో ఎన్‌బీఏ సభ్య కార్యదర్శి అనిల్‌కుమార్ నాసా, ఒడిశా ఓపెన్ యూనివర్సిటీ వీసీ ఎస్ఎస్ పట్నాయక్, ఎంఎస్ రామయ్యా యూనివర్సిటీ డీన్ రంగనాథ్, జేఎన్‌టీయూ వీసీ కిషన్‌కుమార్ రెడ్డి, రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, డైరెక్టర్లు కామాక్షి ప్రసాద్, గిరిధర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కమర్షియల్ విద్యుత్ బిల్లుల వసూళ్లకు స్పెషల్ డ్రైవ్

హైదరాబాద్ సిటీ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న కమర్షియల్ విద్యుత్ బిల్లుల వసూళ్లకు దక్షిణ డిస్కం అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. రంగారెడ్డి జోన్‌లో పాతబకాయిల వసూళ్లు, అండర్ డిస్ కనెక్షన్లు, కమర్షియల్ బిల్లుల వసూళ్లకు రంగారెడ్డి జోన్ డీఈటీ కోటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో నోడల్ టీమ్‌ను నియమించారు. నోడల్ టీంలో అసిస్టెంట్ అకౌంట్‌ఆఫీసర్, స్థానిక ఏడీఈ సభ్యులుగా ఉంటారు. బుధవారం బకాయిల వసూళ్లకు కాటేదాన్ తదితర ప్రాంతాల్లో స్థానిక ఆపరేషన్ వింగ్ ఇంజనీర్లతో కలిసి కమర్షియల్, కేటగిరి 3 సర్వీసులు పరిశీలించడంతో పాటు పాత బకాయిలు చెల్లించాలని వినియోగదారులకు సూచించారు. పలువురి నుంచి బకాయిలు వసూలు చేశారు. విద్యుత్ చౌర్యం, మీటర్ ట్యాంపరింగ్‌కు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

సినిమా నిర్మాణంలో కాస్ట్యూమ్స్ డిజైనింగ్ కీలక పాత్ర



వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తున్న అతిథులు

రవీంద్రభారతి, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): సినిమా నిర్మాణంలో కాస్ట్యూమ్స్ డిజైనింగ్ కీలక పాత్ర పోషిస్తుందని సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ అన్నారు. బుధవారం రవీంద్రభారతిలోని పైడి జయరాజ్ ప్రివ్యూ థియేటర్‌లో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో నితన్ ఆధ్వర్యంలో 'కాస్ట్యూమ్స్ డిజైన్ ఇన్ సినిమా వర్క్‌షాప్'ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మూడు రోజులపాటు జరిగే ఈ వర్క్‌షాపును ఔత్సాహిక సినీ ప్రేమికులు వినియోగించుకోవాలన్నారు. సినిమా రంగంలో అనేక విభాగాల్లో కాస్ట్యూమ్స్ డిజైనింగ్ ఒకటని అయితే సినిమా నిర్మాణంలో ఇది అత్యంత ముఖ్య పాత్ర పోషిస్తుందని అన్నారు. చిన్న సినిమా, పెద్ద సినిమా అనకుండా అన్ని సినిమాల్లో కథకు తగినట్లు కాస్ట్యూమ్స్ ఉంటేనే సినిమా విజయం సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో శ్రీపాద్ మాచర్ల, అక్షరకుమార్ తదితరులు పాల్గొని నిర్వాహకుడు నితిన్‌రెడ్డిని సత్కరించి అభినందించారు.

హెచ్‌సిటీ పనులకు భూసేకరణ పూర్తి చేయండి



అధికారులతో కలిసి భూసేకరణ పనులను పరిశీలిస్తున్న అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయుడు

హైదరాబాద్ సిటీ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్‌లో ట్రాఫిక్ ఇబ్బందులను తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హెచ్-సిటీ పనులు ప్రారంభించేందుకు కావాల్సిన భూ సేకరణను త్వరితగతిన పూర్తిచేయాలని జీహెచ్‌ఎంసీ అడిషనల్ క మిషనర్ శివకుమార్ నాయుడు అధికారులను అదేశించారు. సికింద్రాబాద్ జోన్‌లో పలు ప్రాంతాల్లో బుధవారం ఆయన పర్యటించారు. పాటిగడ్డ ఆర్‌ఓబీ, రసూల్ పుర ఫ్లైఓవర్, ఏఓసి చుట్టూ ప్రత్యామ్నాయ రోడ్డు నిర్మాణం, ఆర్‌కేపురం, చిలకలగూడ ఆర్‌యూబీ పనులకు స్థలాలను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ఈఈ రోహిణి, టౌన్ ప్లానింగ్ అధికారులు, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాములు నాయక్ పాల్గొన్నారు.

నేడు, రేపు ఎంసీహెచ్ఆర్డీలో ప్రిజన్ కాన్ఫరెన్స్



జాతీయ ప్రిజన్ సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర జైళ్ల శాఖ మాజీ ఐజీ ఎ.నరసింహ తదితరులు

పంజాగుట్ట, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): ప్రిజన్ సంస్థ ఆధ్వర్యంలో జైళ్లను పరివర్తన కేంద్రాలుగా ఏ విధంగా తీర్చిదిద్దాలి అనే అంశంపై దేశంలోనే మొట్టమొదటిసారిగా రెండు రోజుల పాటు నేషనల్ ప్రిజన్ కాన్ఫరెన్స్-2025 జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవనరుల అభివృద్ధి సంస్థలో ఈ నెల 20, 21 తేదీల్లో నిర్వహిస్తున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన జైళ్ల శాఖ అధికారులు, సీనియర్ ఐపీఎస్ అధికారులు, విద్యావంతులు, మేధావులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విశ్వవిద్యాలయాల ఉపకులపతులు పాల్గొంటారని రాష్ట్ర జైళ్ల శాఖ మాజీ ఐజీ, ప్రిజన్ వరల్డ్ సంస్థ ఉపాధ్యక్షుడు నరసింహ తెలిపారు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సదస్సుకు సంబంధించిన బ్రోచర్‌ను సంస్థ సభ్యులు ఎ.అశోక్‌కుమార్, బినీత్ సింగ్, ఎల్.ఎం.చౌదరి,వినోద లక్ష్మితో కలిసి ఆవిష్కరించారు. సదస్సును గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రారంభిస్తారని, రెండో రోజు ముగింపు సదస్సు లో సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. డీజీపీ జితేందర్, సంస్థ అధ్యక్షుడు, రాష్ట్ర జైళ్ల శాఖ మాజీ డీజీ వీకే సింగ్ హాజరవుతారని ఆయన చెప్పారు.

తాగునీటి సమస్య నివారణకు సమ్మర్ ప్లాన్

● దుర్గంచెరువు, హఫీజ్‌పేట్ డివిజన్ల జనరల్ మేనేజర్లు



హఫీజ్‌పేట్ జలమండలి జీఎం నారాయణ



దుర్గంచెరువు జలమండలి జీఎం బ్రిజేష్

చందానగర్, మార్చి19 (ఆంధ్రజ్యోతి): వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని, ఫిబ్రవరి నుంచే భూగర్భ జలాలు ఎండిపోవడంతో.. కొండాపూర్, మాదాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల్లో తాగునీటి ట్యాంకర్లు అధికంగా బుకింగ్ చేసుకుంటున్నారు. వారికి 24గంటల లోపే ట్యాంకర్ పంపిస్తున్నామని జలమండలి హఫీజ్‌పేట్, దుర్గం చెరువు డివిజన్ల మేనేజర్లు నారాయణ, బ్రిజేష్‌కుమార్ తెలిపారు. రెండు డివిజన్లలో నీటి కనెక్షన్లు, ట్యాంకర్లతో నీటి సరఫరాను వారు వివరించారు.

ప్ర: వేసవిలో తాగునీటి సమస్యను ఎలా అధిగమిస్తారు?

జ: వేసవి ప్రారంభం నుంచి నీటిఎద్దడి సమస్య ఉంది. ఫిబ్రవరిలోనే భూగర్భ జలాలు తగ్గాయి. దీంతో నీటి వినియోగం రోజురోజుకు పెరుగుతుంది. హఫీజ్‌పేట్, దుర్గంచెరువు డివిజన్లలో వేసవిలో తాగునీటి కోసం బుకింగ్‌లు సాధారణ రోజులలో 170-700 వచ్చేవి. ప్రస్తుతం 350-1600 ట్యాంకర్లు బుకింగ్‌లు అవుతున్నాయి. అందుకోసం ట్యాంకర్ల సంఖ్యతో పాటు ఫిల్లింగ్ పాయింట్లను కూడా పెంచాం.

ప్ర: ట్యాంకర్ల సంఖ్యను పెంచారా ?

జ: హఫీజ్‌పేట్ డివిజన్‌లో 33ట్యాంకర్లు ఉండగా ఇప్పుడు 55 ఉన్నాయి. దుర్గంచెరువు డివిజన్‌లో గతంలో 140 ట్యాంకర్లు ఉండగా 224 వరకు పెంచాం.

ప్ర: ఏయే డివిజన్లలో వాటర్ డిమాండ్ అధికం?

జ: మాదాపూర్, అయ్యప్ప సొసైటీ, కొండాపూర్ ఏరియాల్లో ట్యాంకర్ల బుకింగ్ అధికంగా అవుతున్నాయి. ట్యాంకర్‌కోసం 155313 నెంబరుకు ఫోన్ చేయవచ్చు.

ప్ర: డివిజన్ల వారీగా నీటి కనెక్షన్లు ఎన్ని ఉన్నాయి?

జ: హఫీజ్‌పేట్ డివిజన్‌లో మంచినీటి కనెక్షన్లు 42.529 ఉన్నాయి. వాటిలో కమర్షియల్ కనెక్షన్లు 1,470 ఉండగా, దుర్గంచెరువు డివిజన్‌లో 42.023 తాగునీటి కనెక్షన్లు ఉండగా కమర్షియల్ కనెక్షన్లు 4200 ఉన్నాయి.

ప్ర: ఎంతమందికి ఉచితంగా నీరు అందిస్తున్నారు?

జ: హఫీజ్‌పేట్, దుర్గంచెరువు రెండు డివిజన్లలోని 11సెక్షన్లు కలిపి 52.868 కనెక్షన్లు ఉన్నాయి. ఉచితంగా 20వేల లీటర్ల తాగునీటిని పొందుతున్నారు. ఉచితంగా నీరు కావాలంటే మీటర్‌ను బిగించుకోవాలి.

ప్రేమలో విఫలం.. యువకుడి ఆత్మహత్య



చంద్రశేఖర్ మృతదేహం

హైదర్‌నగర్, మార్చి19 (ఆంధ్రజ్యోతి): ప్రేమలో విఫలమైన ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. తూర్పుగోదావరి జిల్లా వెదులకుంట గ్రామానికి చెందిన కోరుకొండ చంద్రశేఖర్ (24) హైదరాబాద్‌కు వచ్చి కేపీహెచ్‌బీలోని ఓ హాస్టల్‌లో ఉంటున్నాడు. అతడు ఎయిర్‌టెల్ కంపెనీలో ఇంటర్‌నెట్ సెక్షన్‌లో పనిచేస్తున్నాడు. మంగళవారం సాయంత్రం హాస్టల్‌రూమ్ తలుపులు తీయకపోవడంతో తలుపులు పగులగొట్టి చూడగా ఫ్యాన్‌కు ఉరివేసుకుని కనిపించాడు. వెంటనే పోలీసులు మృతుని తల్లిదండ్రులకు సమాచారం అందించారు. మృతుడి తండ్రి రామచంద్రా రావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతికి కారణం ప్రేమలో విఫలం కావడమా.. లేక మరేదైనా ఉందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



ఈనాడు బ్యాంకు 10వ బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న చైర్మన్ గోపీచంద్, సిబ్బంది

గౌలిదొడ్డిలో ఈనాడు బ్యాంకు ప్రారంభం

గచ్చిబౌలి, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గం ఫైనాన్షియల్ డిస్ట్రిక్ గౌలిదొడ్డిలో ఈనాడు బ్యాంకు 10వ బ్రాంచ్‌ను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్యాంకు చైర్మన్ గోపీచంద్ హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బ్యాంకును ప్రారంభించి 26 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గౌలిదొడ్డిలో 10 వ శాఖను ప్రారంభించుకోవడం శుభపరిణామం అన్నారు. ఖాతాదారులకు కావలసిన సేవలను సత్వరం అందించడంతో తమ ప్రత్యేకతను చాటుకుంటూ వారికి మెరుగైన సేవలను అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గౌలిదొడ్డి ప్రాంత ప్రజలు, ఖాతాదారులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థినికి పరీక్ష కిట్లు పంపిణీ చేస్తున్న మాజీ కార్పొరేటర్ సాయిబాబా

పదో తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్ల పంపిణీ

హైదర్‌నగర్, మార్చి19(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల బుధవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా హాజరై కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్, పెన్సిళ్లు పంపిణీ చేశారు. పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని వారికి సూచించారు. కార్యక్రమంలో హెడ్ మాస్టర్ రాజశేఖర్‌రెడ్డి, ఏఎస్ఐ ఎండీ రహీం, గాలి నరహరి, రాంభూపాల్‌రెడ్డి, సయ్యద్, అహ్మద్, జ్యోత్స్న, వీణమ్మ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ అంజిరెడ్డికి అభినందనలు తెలుపుతున్న రవికుమార్ యాదవ్

ఎమ్మెల్సీ అంజిరెడ్డికి సత్కారం

గచ్చిబౌలి, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఇటీవల జరిగిన నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ జిల్లా ఎమ్మెల్సీగా ఎన్నికైన ఎం.అంజిరెడ్డిని, శేరిలింగంపల్లి బీజేపీ ఇన్‌చార్జి ఎం.రవికుమార్ యాదవ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఆయన రామచంద్రాపురంలో నివసిస్తున్న అంజిరెడ్డి ఇంటికి వెళ్లి శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో అంజిరెడ్డి కుటుంబసభ్యులు ఉన్నారు.